క్లుప్తంగా

రాష్ట్రస్థాయి ఖాదీ మహోత్సవాలకు కైకరం విద్యార్థి ఎంపిక



పవన్‌కుమార్‌తో ఉపాధ్యాయులు

ఉంగుటూరు: కైకరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వందానినాగ సాయి పవన్‌కుమార్ రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపికయ్యారు. ఏలూరు కస్తూర్బా బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఖాదీ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రథమస్థానం సాధించాడు. ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు ఎంపికైన సాయిపవన్‌ను అభినందించారు.

ఘన సత్కారం



మరడసాంబశివరావును సత్కరిస్తున్న వెలమ సంక్షేమ సంఘ నాయకులు

ఉంగుటూరు: నారాయణపురం ఉపసర్పంచిగా ఎన్నికైన మరడ సాంబశివరావును నారాయణపురం వెలమ సంక్షేమ సంఘం నాయకులు సత్కరించారు. శుక్రవారం నిర్వహించిన ఈకార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం నాయకులు బళ్ల త్రిమూర్తులు, తొత్తల గణపతి, సప్పా వీరబాబు, నల్ల ఆనంద్, వెలమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

లక్ష గోనె సంచులు సిద్ధం



శ్రీరామవరం ఆర్‌బీకేలో సిబ్బందితో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి గద్దె రమేష్

దెందులూరు: దెందులూరు మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో లక్ష గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయని దెందులూరు మండల వ్యవసాయశాఖాధికారి గద్దె రమేష్ అన్నారు. శుక్రవారం శ్రీరామవరం రైతు భరోసా కేంద్రంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకుని ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలన్నారు.

పంచాయతన క్షేత్రంలో నవ హారతులు



నదులకు నవ హారతులిస్తున్న వేద పండితులు

నిడమర్రు(గణపవరం): నిడమర్రు మండలం మందలపర్రులోని ప్రముఖ శ్రీపంచాయతన క్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం నీలకంఠేశ్వరస్వామికి పంచాభిషేకాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి, పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నదులకు నవ హారతులు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గంగ, యమున, గోదావరి, సరస్వతీ మాతలకు తొమ్మిది హారతులు ఇచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బాలికలకు ఉన్నత విద్యనందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారులు

గణపవరం: వచ్చే ఏడాది ఫిబ్రవరి 2వ తేదీ వరకూ 100 రోజుల పాటు నిర్వహించే ఆడ పిల్లలను రక్షించండి- ఆడ పిల్లలను చదివించండి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి అన్నారు. శుక్రవారం గణపవరం పీహెచ్‌సీలో ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎం, ఆశవర్కర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఆడ పిల్లలకు ఉన్నత విద్యనందించాలని తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. సమావేశంలో సీహెచ్‌వో జాలాది విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలకు స్వర్ణయుగం

కొయ్యలగూడెం: సహకార సంఘాలకు స్వర్ణయుగం నడుస్తోందని డీసీఏవో ఆరువెల్లి శ్రీనివాస్ తెలిపారు. కొయ్యలగూడెం పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు మంతెన సోమరాజు ఆధ్వర్యాన నిర్వహించిన అఖిల భారత సహకార 70వ వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజయ్యారు. రామదాసు సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ కొయ్యలగూడెం సొసైటీకి త్వరలో పెట్రోల్ బంకు, జనరిక్ మందుల షాపు మంజూరు కానున్నాయని తెలిపారు. కార్యదర్శి యర్రంశెట్టి సుబ్రహ్మణ్యం, డీసీసీబీ ఎం.కనకమహాలక్ష్మి, సూపర్‌వైజర్ ఎస్‌హెచ్ దస్తగిరిషా, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సమాంతరంగా సంక్షేమ పాలన



గణపవరం: సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నేతలు



దెందులూరు: గాలాయగూడెంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

గణపవరం: సీఎం జగన్ పాలనలో పేదలకు మేలు చేకూరిందని గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము అన్నారు. శుక్రవారం గణపవరంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను విజయవంతంగా ఐదేళ్ల అమలుచేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ గెలిపిస్తే ఇంతకన్నా మెరుగైన పథకాలను తీసుకువస్తారన్నారు. అభివృద్ధికి సమాంతరంగా సంక్షేమ పాలన అందించిన ఘనత జగన్‌కు దక్కుతుందనన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూర అలంకారం, వైస్ ఎంపీపీ సలాది దుర్గారత్నకుమారి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, పార్టీ నాయకులు రొంగల శ్రీను, మహ్మద్‌జానీ, ఎంపీటీసీ బత్తి సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

జగనన్న అవసరం ప్రజలందరికీ తెలిసింది

దెందులూరు: ప్రజలందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అవసరమని తెలిసిందని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శుక్రవారం గాలాయగూడెంలో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామ పంచాయతీ సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు నిర్మించిన వైఎస్సార్ సీపీ స్తూపాన్ని ప్రారంభించి పార్టీ పతాకాన్ని నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు ఎగురవేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో పూర్తి చేసిన అభివృద్ధిని వివరించి ప్రజల సమస్యలను అడిగి నమోదు చేసుకున్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి దెందులూరు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి చేస్తున్న సేవలకు ప్రజలందరూ మద్దతునివ్వాలని కామిరెడ్డి నాని, నిట్టా లీలానవకాంతం కోరారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం, కోరుకునే ఏకైక ప్రజానేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వారన్నారు. మునునూరి సత్యనారాయణ, శివ, వార్డు మెంబర్లు రాజేష్, శ్రీధర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం జగన్

- అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- చిన్న వెల్లమిల్లిలో ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం



చిన్న వెల్లమిల్లిలో గ్రామస్తులకు ప్రభుత్వ పథకాలు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఉంగుటూరు: ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం జగన్ అని అందువల్లే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండలం చిన్న వెల్లమిల్లిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే వాసుబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలవుతున్నాయని అన్నారు. సచివాలయం, వలంటీరు వ్యవస్థ తీసుకురావడం ద్వారా లబ్ధిదారులకు పథకాలు పారదర్శకంగా అందిస్తున్నట్టు తెలిపారు. ఇంటివద్దకే వెళ్లి పెన్షన్, రేషన్ సరుకులు అందజేస్తున్నట్టు తెలిపారు. బ్రోచర్లను పంచుతూ ఇంటిలో ఎంత లబ్ధి అందుకున్నది వాసుబాబు వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మరడ మంగరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద జయలక్ష్మి, సర్పంచి వస్కకుమారరాజు, ఉపసర్పంచి నాగు, డా.కుమార్, పలువురు గ్రామంలోని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి



మహాధర్నా కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తోన్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని రైతు సంఘాలు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరాయి. ఈ మేరకు స్థానిక ఆర్ఆర్‌పేటలోని స్ఫూర్తిభవన్‌లో ఏపీ రైతు సంఘాల జిల్లా సమన్వయ కమిటీ, కేంద్ర కార్మిక సంఘాల జిల్లా సమన్వయ కమిటీ సంయుక్త సమావేశం శుక్రవారం ఏర్పాటుచేశారు. మహాధర్నా కరపత్రం విడుదల చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కె.కృష్ణమాచార్యులు మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోదీ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం, రైతు రక్షణ విమోచన చట్టం తక్షణం తేవాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని కోరారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలన్నారు. ఆయా సంఘాల నాయకులు కొర్రి విజయలక్ష్మి, కాకి నాని, ఎ.అప్పలరాజు, వి.సాయిబాబు, బి.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషను పరిరక్షించడమే లక్ష్యం



భీమడోలు: లైబ్రరీలో వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న తుమ్మల ఉమామహేశ్వరరావు, మండే సుధాకర్

భీమడోలు: తెలుగు భాషను పరిరక్షించడమే గ్రంథాలయాలు లక్ష్యమని డైమండ్స్ లయన్స్ క్లబ్ చార్టెడ్ అధ్యక్షుడు తుమ్మల వెంకట ఉమామహేశ్వరరావు అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నాల్గవ రోజైన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనంలో భాగంగా తెలుగు సాహిత్యంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అధ్యక్షత వహించారు. జూనియర్, సీనియర్స్ విభాగాల్లో వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యం ఫౌండేషన్ అధినేత బాల నాగు విజయసారధి, రిటైర్డ్ హెచ్‌ఎం బాబూరత్నం , టీచర్ హిమబిందు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల చిన్నారులు పాల్గొన్నారు. పూళ్ల గ్రంథాలయంలో గ్రంథపాలకుడు డీఎస్‌టీ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, టీచర్లు పెద్దలు, యువకులతో కలిసి ర్యాలీ చేసారు. దిశ చట్టంపై వ్యాసరచన పోటీ, చిన్నారులకు మ్యూజికల్స్ చైర్స్ పోటీలు నిర్వహించారు. గుండుగొలను లైబ్రరీలో గ్రంథపాలకులు జి.నాగమణి ఆధ్వర్యంలో బాలికా విద్యపై వక్తృత్వ పోటీలు, చిన్నారులకు వేమన పద్యాల పోటీలు నిర్వహించారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

దెందులూరు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రాథమిక పాఠశాల టీచర్ సీహెచ్ పద్మావతి అన్నారు. శుక్రవారం పోతునూరు గ్రంథాలయంలో స్థానిక గ్రంథాలయాధికారి రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు కవితలు చదివి వినిపించారు.



పెదపాడు: శాఖా గ్రంథాలయంలో విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న పెదపాడు మానవత అధ్యక్షుడు కుకునూరి రాంబాబు

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

పెదపాడు : స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు గ్రంథపాలకుడు దుగ్గిపోగు జాన్‌బాబు తెలిపారు. కవి సమ్మేళనంలో సెమినార్లు, రచయితల సందేశాలు అందించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించి అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు కే రామకృష్ణ, ఉపాధ్యాయులు వేల్పుల ప్రభాకరరావు, రామాల బెంజిమన్ వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మూర్ఛ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాలి



గోపన్నపాలెంలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రాజశేఖర్

దెందులూరు: ప్రతి ఒక్కరూ మూర్ఛ వ్యాధిపై అవగాహన పెంపొందించుకుని ఆహార నియమాలను పాటించాలని గోపన్నపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం గోపన్నపాలెం పీహెచ్‌సీలో ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో జాతీయ మూర్ఛ దినోత్సవం (ఎపిలేప్సిడే)పై అవగాహన సదస్సు నిర్వహించారు. మూర్ఛ వ్యాధి బారినపడిన వ్యక్తులు, కుటుంబాలు సమాజాలపై దాని ప్రభావంపై అవగాహన పెంపొందించేందుకు జాతీయ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఏటా నవంబర్ 17న దేశంలో జాతీయ మూర్ఛ దినోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. నాడీ సంబంధిత రుగ్మత మూర్ఛతో ప్రపంచ వ్యాప్తంగా 7 కోట్ల మంది, దేశంలో 1.2 కోట్ల మంది ఉన్నారన్నారు. ఆల్కహాల్ అలవాటు, ఒత్తిడి ఉండకూడదని తలకు గాయాలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, త్వరగా నిద్రపోవాలని దివ్యాంగుల పునరావాస కేంద్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. కృత్రిమ అవయవాలు, ఫిజియోథెరపీ, ఆడియోలాజీ, స్పీచ్ థెరపీ, యూడీఐడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రబీలో ఆరుతడి పంటలు వేయాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న పెదపాడు మండల వ్యవసాయ అధికారి ప్రదీప్‌కుమార్

పెదపాడు: బోరు వెల్ ఆధారిత రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని పెదపాడు మండల వ్యవసాయ అధికారి వీ ప్రదీప్ కుమార్ సూచించారు. పెదపాడు మండలంలోని వట్లూరు రైతు భరోసా కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచనల మేరకు బోరు వెల్ సదుపాయం ఉన్నప్పటికీ రబీ సీజన్‌లో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయడం మంచిదన్నారు. ఆ దిశగా ముందుకు సాగాలని సూచించారు. భూమి స్థితిగతులు నీరు కరెంటు లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంట మార్పిడికి అవకాశం ఉన్న రైతులు తప్పనిసరిగా వరికి బదులు ఇతర పంటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్లూరు గ్రామ రైతులు వ్యవసాయ సలహా మండలి సభ్యులు కే నాగవెంకట శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ చింతా మధుసూధనరావు, రైతుభరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సాయంతో పాఠశాలలో అభివృద్ధి పనులు



దాతల సాయంతో నిర్మించిన భోజన శాల, సైకిల్ షెడ్డును ప్రారంభించిన సర్పంచి సుధీష్ణ

ఉంగుటూరు: దాతలు సాయంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాగుపాడు సర్పంచి కడియాల సుధీష్ణ అన్నారు. కాగుపాడులో రూ.7 లక్షలు వ్యయంతో దాతలు నిర్మించిన సైకిల్ షెడ్డును, భోజనశాలను శుక్రవారం సర్పంచి సు. దీష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ కాగుపాడు అభివృద్ధికి దాతలు ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. ఎన్ఆర్ఐలు డా. సుంకవల్లి కృష్ణారావు, సూర్యలక్ష్మి వారి కుమారులు డా.వేణుగోపాల్, డా.అనుపమ, డా.క్రాంతికిరణ్, డా.పల్లవి, కుమార్తె పద్మజ, డా. సత్యనారాయణ వారి తల్లిదండ్రుల పేరున సుంకవల్లి రాజగోపాలరావు, గోపెమ్మల జ్ఞాపకార్థం పెడ్లు నిర్మించారని సర్పంచి వెల్లడించారు. దాతలు ఏటా మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుంకవల్లి కుమారి, వంకిన నారాయణరావు, కడియాల జానకి రామ్, కడియాల రంగారావు, కడియాల రవిశంకర్, వంకిన ప్రతాప్, కడియాల వెంకటేశ్వరరావు, కడియాల ప్రేమ సాయి, కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, యోగానందం, బ్రహ్మానందం పాల్గొన్నారు.

నేడు సూర్యరావుపేటలో గడగగడపకు మన ప్రభుత్వం

పెదవేగి : ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అధ్యక్షతన పెదవేగి మండలంలోని సూర్యరావుపేటలో మధ్యాహ్నం 3:30 నుంచి రాత్రి 9:30 గంటల వరకు నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాబు కోరారు.

వైభవంగా పడి పూజ





గాలాయగూడెంలో పడి పూజ వేదిక, పడి పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

దెందులూరు: గాలాయగూడెం అచ్చమ్మపేరంటాలమ్మ తల్లి ఆలయంలో గురుస్వామి పెద్దిశెట్టి నాని అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కేరళకు చెందిన మురళీధరన్ నంబూద్రి ముఖ్య అతిథిగా విచ్చేసి తడికమళ్ళ ప్రసాద్, రాజేష్ గురుస్వామి ఆధ్వర్యంలో భజన, పడిపూజ నిర్వహించారు. 18 మెట్లతో కూడిన వేదిక పడిపూజలో ప్రత్యేకాలంకరణగా నిలిచింది. భవానీలు, శివస్వాములు, సాయి స్వాములు, గోవిందస్వాములు, అయ్యప్పస్వాములు పడిపూజలో పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఏలూరు (టూటౌన్): మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను (ఆప్కాస్) పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ)జిల్లా గౌరవాధ్యక్షుడు బి.సోమయ్య కోరారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 20, 21 తేదీల్లో ఆందోళన చేస్తామన్నారు.

భక్తి శ్రద్ధలతో నాగులచవితి



భీమడోలు: గోదావరి కాల్వ గట్టుపై పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



దెందులూరు: స్థానిక చెక్‌పోస్టు వద్ద పుట్టలో పాలు పోసి పూజలు చేస్తున్న భక్తులు

దెందులూరు: నాగుల చవితి సందర్భంగా శుక్రవారం మండలంలో గ్రామగ్రామాన పూజలు నిర్వహించారు. దెందులూరు చెక్ పోస్టు వద్ద కనకదుర్గమ్మవారి ఆలయ సన్నిధిలోని పుట్టలో భక్తులు పాలు పోసి పూజలు నిర్వహించి స్వామివారికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. పుట్ట చుట్టూ ప్రదక్షిణలు చేశారు. దెందులూరు, మేధినరావుపాలెం, జోగన్నపాలెం, సోమవరప్పాడు, ఇతర గ్రామాల్లో నాగేంద్రస్వామి ఆలయాల్లో గ్రామ గ్రామాన పొలాల్లో ఉన్న పుట్టలకు భక్తులు పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు.

పుట్టల వద్ద కోలాహలం

భీమడోలు: నాగులచవితి పర్వదినాన్ని శుక్రవారం మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పొలాలు, కాలువ గట్లపై ఉన్న పుట్టల వద్ద నాగేంద్ర స్వామివారికి పూజలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నాగులచవితి పండుగను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. భీమడోలు, గుండుగొలను, సాయన్నపాలెం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విశేష పూజలు చేసారు. గుండుగొలనులోని వల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామి వార్లకు పూజలు చేసారు. భీమడోలు గోదావరి కాల్వ గట్టుపై ఉన్న శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేసారు. గుండుగొలనులో ప్రసిద్ధి చెందిన శ్రీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామిని భక్తులు విశేషంగా దర్శించుకున్నారు. పూళ్ల పంచాయతీ శివారు సాయన్నపాలెంలో స్వయంభువుగా వెలసిన నాగేంద్ర స్వామికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేసారు. పూళ్లలోని భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేసారు.

సువర్ణేశ్వరస్వామి ఆలయంలో పూజలు

గణపవరం: గణపవరంలోని సువర్ణేశ్వరస్వామి ఆలయంలోని సుబ్బారాయుడు గుడి వద్ద, సరిపల్లె, పిప్పర, కాశిపాడు గ్రామాల్లో నాగులచవితి సందర్భంగా శుక్రవారం పుట్టల వద్ద భక్తులు పూజలు చేశారు.